విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 16, ఫిబ్రవరి 2024

ప్రభుత్వ రహదారా...పరిశ్రమకు రహదారా..?

▶▶ రహదారి పైనే రాంకోకు సిమెంట్ రాయి తరలింపు

▶▶ పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కిలోమీటర్ల మేర ప్రధాన రహదారిపైనే సిమెంట్ రాయిని తరలిస్తున్న ప్రశ్నించే అధికారి కరువయ్యారు. ప్రజా రవాణాకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ రహదారులు పరిశ్రమకు బాగా ఉపయోగపడుతున్నాయి. టన్నుల కొద్ది సున్నపురాయిని టిప్పర్ల లో తరలిస్తుండడంతో ప్రధాన రహదారి దెబ్బతింటున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రజా రవాణా కోసం కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారులను పరిశ్రమలు తమ అడ్డాగా ఉపయోగిస్తున్నాయి. మండలంలోని కలవటాల గ్రామ పరిధిలోఉన్న రాంకో సిమెంట్ పరిశ్రమకు సున్నపురాయిని కనకాద్రి పల్లి మైనింగ్ నుండి కూడా తరలిస్తున్నారు. 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న కనకాద్రిపల్లి మైనింగ్ నుండి ఇటిక్యాల, కొలిమిగుండ్ల మీదుగా టిప్పర్ల ద్వారా రాంకో ఫ్యాక్టరీ కి సున్నపురాయిని తరలిస్తున్నారు.ఐదు కిలోమీటర్లు 544డి జాతీయ రహదారిని, మూడు కిలోమీటర్లు కొలిమిగుండ్ల -జమ్మలమడుగు ప్రధాన రహదారిని యాజమాన్యం ఉపయోగించుకుంటున్నది. టిప్పర్లతో ఏదేచ్ఛగా సిమెంట్ రాయిని తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. పరిశ్రమకు సున్నపు రాయిని తరలించాలంటే యజమాన్యం ప్రత్యేకంగా రహదారిని నిర్మించుకోవడం లేదా కన్వర్ట్ బెల్ట్ ద్వారా సిమెంటు రాయిని తరలించుకోవాలి తప్ప ప్రజా రహదారులను వినియోగించుకోవడం నిబంధనలకు విరుద్ధం. ప్రధాన రహదారులు ధ్వంసం అయితే ఎవరు బాధ్యత వహించి మళ్లీ నిర్మించాలి,ప్రమాదాలు జరుగుతే ఎవరు బాధ్యత తీసుకోవాలని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : సీయం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ వైఎస్ఆర్ సీపీ నాయకుడు పాతపేట రఫీ అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్ర నాథ్ సహకారంతో డోన్ పట్టణానికి చెందిన పెన్నెర రాజు యాదవ్,సుబ్బలక్ష్మి దంపతుల కుమార్తె పెన్నెర మౌనిక తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం మంత్రి రాజారెడ్డి దృష్టికి తీసుకురాగా మంత్రి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 5 లక్షల రూపాయల చెక్కును ను మంజూరు చేశారు. చెక్కును ఏపి మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు , చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సమీర్, చాంద్ బాషా,దుబాయ్ శ్రీను,కుమార్,ఆది, శేక్షా పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని ఆయా గ్రామాలలోనీ పోలింగ్ కేంద్రాలను పరిసరాలను పరిశీలించడం జరిగిందని ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే పోలింగ్ కేంద్రాలైన ఆలమూరు ఉన్నత పాఠశాల, హరినగరం, చిత్రేనిపల్లి,ముకుందాపురం గ్రామాలలోని పాఠశాలలలోని పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు త్రాగునీటి వసతి, విద్యుత్ ఏర్పాట్లు, మరుగుదొడ్లు, పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశీలించి నివేదికలను తయారుచేసి మండల తహసిల్దార్‌కు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈయన వెంట రుద్రవరం పోలీసులు ఉన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని 12వ వార్డులో వార్డు ఇన్చార్జ్ గుత్తినరసింహులు ఆధ్వర్యంలో బాబుషూరిటీ భృవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ బాబు

విశాలాంధ్ర-అవుకు: అవుకు ఎస్సైగా కిరణ్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. అవుకు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న విష్ణు నారాయణ ను జిల్లా ఉన్నతాధికారులు పలు ఆరోపణల నేపథ్యంలో విఆర్ కు పంపగా, కర్నూలు జిల్లా మాధవరం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కిరణ్ బాబును అవుకు ఎస్ఐగా బదిలీ చేశారు. ఈ మేరకు కిరణ్ బాబు బాధ్యతలు చేపట్టారు. ఏడు నెలల కాలంలోనే ముగ్గురు ఎస్ఐలను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వివిధ ఆరోపణలతో బదిలీపై విఆర్ కు పంపడం జరిగింది. వచ్చిన వారు ఎక్కువ కాలం పని చేయకుండానే బదిలీ కావడంతో ఒక్కసారిగా అసాంఘిక కార్యకలాపాలు మండలంలో పెరిగిపోయాయి. ఎన్నో రోజులుగా స్తబ్దుగా ఉన్న నాటుసారా వ్యాపారులు తమ కార్యకలాపాలను ఉధృతం చేశారు. అలాగే పేకాట,మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయి అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ బాబుకు మండలంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలైన నాటు సారా తయారీ, రవాణా, అమ్మకం, పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలు సవాల్ గా మారనున్నాయి.

అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం లక్షలాదిమంది భక్తుల ఆరాధ్య దైవమైన మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు . సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జన్మదినం పురస్కరించుకుని ఆలయ ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, నారాయణస్వామి,సురేష్ స్వామి,కిట్టయ్య స్వామి,రోహిత్ స్వామి,సుబ్బయ్య స్వామి ప్రాంత: కాలమున స్వామివారికి 108 లీటర్ల పాలాభిషేకం,పలు విశేష పూజలు,అర్చనలు,మహాసర్ప సూక్తంతో కుంభాభిషేకములు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వల్లి దేవసేన,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ వేదికకు చేర్చి భాజా భజంత్రీల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కళ్యాణోత్సవం నిర్వహించారు.స్వామివారి కల్యాణ మహోత్సవానికి భక్తాదులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యి భక్తిశ్రద్ధలతో తిలకించారు.శ్రీ స్వామివారి ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ,పూజాలంకరణలతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నందివర్గం ఎస్సై తిరుపాలు,పాణ్యం ఏఎస్ఐ రఫీ,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, నందివర్గం ఏపీజిపి మేనేజర్ సుజిత్,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో వెలసిన కాశీ విశ్వేశ్వర ఆంజనేయ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆల యం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను గురు వారం కమిటీ నిర్వాహ కులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ పండితులు వార ణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో మరో నలుగురు పురోహితులు లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు భోజన వసతిని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నల్లగట్ల వెంకటేశ్వర్లు,బోనగిరి కృష్ణమూర్తి,లింగంసత్యం,నూకలకృష్ణమూర్తి, టంగుటూరి శ్రీనివాసులురాచమడుగువెంకటేశ్వర్లు,బైసానిరవి,భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో నూతనంగా వేంకటేశ్వరస్వామి, సాయిబాబా, వీరభద్రస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాలను నూతనంగా నిర్మించారు. రూ.1.30 కోట్లతో ఆలయాలను నూతనంగా నిర్మించారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆలయాల్లో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక హోమాలు, పూర్ణాహుతి, కుంభాభిషేకం, వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

నంద్యాల అందం.. మేడిపండు చందం

▶▶ కాల్వల పరిస్థితి చూడతరమా

▶▶ సమస్యలపై నిలదీసిన కాంగ్రెస్ నేత గోళ్ల రాజేష్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల అందం.. మేడిపండు చందంగా మారిందని,కాల్వల పరిస్థితి చూడతరమా అని స్థానిక సమస్యలపై కాంగ్రెస్ నేత గోళ్ల రాజేష్ నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది, అత్యవసరాల కోసం కాల్వల్లో పూడికల కోసం 60 మందిని ఏర్పాటు చేశారని చెబుతూ లక్షల్లో జీతాలు తీసుకుంటున్నా,ఎందుకు కాలువలను శుభ్రం చేయలేక పోతున్నారని ఆయన నిలదీశారు.శానిటేషన్ సిబ్బందికి ప్రతి నెల అక్షరాల కోటి 30 లక్షలు జీతాలకు ఖర్చు చేస్తున్నట్లు తెలిసిందని,దోమల నివారణ పట్టించుకోరు, కాల్వల్లో పూడికలు తీయరు, పన్నులు మాత్రం కట్టించుకుంటారని రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికయినా మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి శానిటేషన్ పై శ్రద్ధ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బస్ స్టాండ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు వున్న కాల్వలో చెత్తా, చెదారం లేకుండా ఒక రోజైనా ఉందా అని నిలదీశారు.డబరాల మసీదు ఎదురుగా రోజు కాల్వల్లో చెత్త అడ్డం పడుతూ రోజు మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంటుందని,అధికారుల పనితీరుకుఇది నిదర్శనమని ఆరోపించారు. సందు గొందుల్లో ఇక చెప్పనవసరం లేదని ప్రజలు ఆరోపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సాయంత్రం వేళ బయటికి రావాలంటేనే దోమల బాధతో ప్రజలు బయటికి రాని పరిస్థితి ఏర్పడిందని,దోమల బాధ నుండి చెత్తాచెదారం నుండి ప్రజలను కాపాడాలని కాంగ్రెస్ నేత గోళ్ళ రాజేష్ డిమాండ్ చేశారు.

చంద్రబాబు సమక్షంలో చేరిన కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సిపి తిమ్మారెడ్డి మనవడు కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు చింతకుంట శ్రీనివాసరెడ్డి (వాసు) గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. విజయవాడలోని చంద్రబాబు నివాసంలో చంద్రబాబును కలిసి తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఆయనను పార్టీలోకి స్వాగతించి టిడిపి కండువా కప్పారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడుల సమక్షంలో తెదేపాలో చేరారు.చంద్రబాబుకు శ్రీశైల మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని అందజేశారు.కాగా గత 20 సంవత్సరాల నుంచి వాసు కుటుంబం గంగుల కుటుంబంతో ప్రయాణం చేసి వారి గెలుపులో కీలకపాత్ర వహించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వాసు వైకాపాను వీడి టిడిపిలో చేరడం నియోజవర్గంలో వైకాపాకు పెద్ద దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ సందర్భంగా చింతకుంట శ్రీనివాస్ రెడ్డి (వాసు) మాట్లాడుతూ రాష్ట్రమంతా తెలుగుదేశం గాలివీస్తోందని రానున్న ఎన్నికల్లో తెదేపా ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెదేపా గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మాజీ మంత్రులు భూమా అఖిలప్రియ, ఏరాసు ప్రతాపరెడ్డి లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీరుస్తాం

విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్ : నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో రాబోయే వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ పేర్కొన్నారు,బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో చేతిపంపులు నీటి కుళాయిలు ప్రతి కాలనీలో ప్రతి వార్డులలో మరమ్మతులను చేయిస్తూ నీటి సమస్యలేకుండాచూస్తున్నామని అన్నారు. అలాగే నిటి సమస్య ఉన్న చోట ట్యాంకర్లను పెట్టి నీటిని అందిస్తున్నామని వారికి ఎలాంటి సమస్య లేకుండా తీరుస్తామన్నారు.పట్టణంలోని ప్రజలకు నీటి సమస్య తీర్చేందుకు పలు చర్యలు తీసుకుంటామన్నారు. పలు వార్డులలో పలు కాలనీలలో నీటి సమస్య ఉంది అని మా దృష్టికి తీసుకువస్తే తక్షణమే ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కావున పట్టణ ప్రజలు వేసవిలో నీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ముందస్తుగానే నీటి సమస్యలపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో కౌన్సిలర్లతో చర్చించి ఎక్కడైనా నీటి సమస్య ఉందని తెలిస్తే తక్షణమే అక్కడకు చేరుకొని పరిశీలించి ఆ యొక్క నీటి సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు. దాదాపుగా పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉన్న చేతి పంపు బోర్లు, నీటి కుళాయిలు అన్నీ కూడా సక్రమంగానే పనిచేస్తున్నాయని అన్నారు. అవసరం లేని చోట ఉన్న బోర్లను పరిశీలిస్తున్నామని అవసరమున్న చోట బోర్లు వేసేందుకు కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆత్మకూరు పట్టణ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యలను తెలుసుకుంటూ వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆసియా మరూఫ్, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ , కో ఆప్షన్.సభ్యులు ఎం. ఏ. రషీద్, వైస్.చైర్మన్ మూల రాజగోపాల్, కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

యువత వైసీపీకి వెన్నెముక

▶ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సిద్ధం కావాలి

▶ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : వైయస్సార్ పార్టీకి యువత వెన్నెముక లాంటి వారని, రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి సిద్ధం కావాలని ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, నంద్యాల్లో శిల్ప సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు యువత ఆకర్షితులు కావడం, సేవా కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం ఉండాలన్న సదాశయంతో వైఎస్ఆర్ పార్టీలోకి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని 10వ వార్డులో 150 మంది యువకులు కౌన్సిలర్ మజీద్ వైసీపీ నాయకులు ఆర్ల వెంకటస్వామి, ఘట్టాల్ నగర్ కాద్రి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి ప్రేమతో సాదరంగా ఆహ్వానం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని,యువతలో చైతన్యం రావడం సంతోషంగా ఉందని, పార్టీకి వెన్నెముకలా యువత పనిచేయాలని కోరారు.సత్సంకల్పంతో యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. నేటి నుండి వైసీపీశిల్పా కుటుంబంలో వీరంతా సభ్యులని, ఒక కుటుంబంగా కలసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్, ఇలియాస్, ఫైరోజ్, సలీం, అఫ్రోజ్, మన్సూర్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వాలంటీర్లకు నగదు పురస్కారాలు

జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా వ్యాప్తంగా 8,842 మంది ఉత్తమ గ్రామ,వార్డు సచివాలయ వాలంటీర్లకు 13.62 కోట్ల నగదు పురస్కారాలు అందించామని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన కింద ఉత్తమ గ్రామ,వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రధానం చేసే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ అబుల్ కలాం, కేడిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డీఎల్ డిఓ కల్యాణి గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్ లు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వ సేవలందిస్తున్న నిస్వార్థ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ జిల్లా వ్యాప్తంగా 8,842 మంది వాలంటీర్లకు 13.62 కోట్ల నగదు పురస్కారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 33 మందికి సేవా వజ్ర, 174 మందికి సేవా రత్న, 8635 మందికి సేవా మిత్ర మొత్తం 8,842 మంది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అవినీతికి తావు లేకపోవడం, సచ్చీలత, ఇంటింటి సర్వే, హాజరు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండడం, యాప్ ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం తదితర అంశాలలో పనితీరును ప్రామాణికంగా తీసుకొని అవార్డులకు ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వా సుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆస్పత్రి సూపరింటెంట్ ప్రసాద్ రావు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రసాద్ రావు తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంట్ మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు ప్రారంభమయ్యాయన్నారు. న్యూరో, నెఫ్రాలజీ, యురాలజీతో పాటు కిడ్నీ సంబదిత వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉన్నారని, ఈ విభాగాలలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులలో వైద్యులను నియమించడం జరిగిందన్నారు. నెఫ్రాలజీ, న్యూరాలజీ ఓపీ మంగళ, గురు, శనివారాల్లో, యూరాలజీ, న్యూరో ఫిజీషియన్ ఓపీ సోమ, బుధ, శుక్రవారాల్లో ఉంటుందని వివరించారు. వీటితో పాటు త్వరలో క్యాన్సర్, గుండె సంబంధ వైద్య నిపుణులు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డా. శిరీష, డా. నిరంజన్ తో పాటు నూతనంగా ఏర్పాటయిన వివిధ విభాగాల స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.

మార్చి 10 లోగా లైసెన్సులు తీసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : పాల సేకరణ విక్రయదారులు మార్చి 10లోగా లైసెన్స్ తీసుకోవాలని పశువైద్యాధికారి మరియు మిల్క్ ఇన్స్పెక్టర్ డా: భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ పాల డెయిరీలో వెన్న శాతం, ఘన పదార్థాల శాతాలను నిర్ధారించేందుకు వినియోగించే మిల్క్ అనలైజర్స్, ఎలక్ట్రానిక్ మిల్క్ టెస్టర్ లకు మార్చి 10వ తేదీలోగా విధిగా లైసెన్సులు తీసుకోవాలి ఆయన సూచించారు,పాల సేకరణ, విక్రయాల్లో మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు సరైన పాల ధర వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ మిల్క్ ప్రొక్యూర్మెంట్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సేఫ్టీ ఆఫ్ మిల్క్ స్టాండర్డ్స్ యాక్ట్ 2023 అమ లవుతుందని తెలిపారు.ఈ చట్ట ప్రకారం పాల సేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్ల నిర్వాహకులంతా తాము వాడుతున్న పరికరాలకు విధిగా లైసెన్సులు పొందాలని పేర్కొన్నారు,తమ వివరాలను సమీప పశు వైద్య సిబ్బందికి తెలియజేసి నిర్దేశించిన రుసుము 1000 రూ చెల్లించి లైసెన్సులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు,లైసెన్స్ పొందకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

గిరిజనుల ఆరాధ్యదైవంనకు పూజలు

విశాలాంధ్ర - వెలుగోడు : సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వెలుగోడు మండలం జమ్మినగర్ తండాలో భోగ్ బండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. గిరిజనుల ఆరాధ్యదైవం స్వామివారిని పూలమాలతో అలంకరించి, కొబ్బరి కాయలు కొట్టి తండా వాసు లంతా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల వైస్ ఎంపీపీ కొడావత్ శంకర్ నాయక్, బంజారా ధర్మ రక్ష సమితి రాష్ట్ర నాయకులు నగేష్ నాయక్,బద్దే నాయక్,టీడీపీ యువ నాయకులు నాగరాజు నాయక్,హెూంగార్డు రాము నాయక్,వైయస్సార్సీపి ఎస్టి సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, బద్దే నాయక్, నీలా నాయక్, మంగే నాయక్ , పి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో విద్యార్థినిల ప్రతిభ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాలలోని పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో గత నెల 20, 21 తేదీలలో 37వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ తైక్వాండో పోటీలు జరిగాయి. పోటీలలో ఆళ్లగడ్డ పట్టణంలోని అరుణోదయ యుపి స్కూల్ లో ఐదవ తరగతి విద్యార్థిని పి. ఐనియా జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్, రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ పొంది మంచి ప్రతిభ కనబరిచారు. అలాగే రెండవ తరగతి చదువుతున్న పి.అయానా అనే విద్యార్థినీ కాంస్య మెడల్, ఒకటవ తరగతి చదువుతున్న పి.అజీనా గోల్డ్ మెడల్ సాధించారు. ముగ్గురు బాలికలు మౌలానా అబ్దుల్ అజీజ్ కుమార్తెలు. ఈ ముగ్గురు విద్యార్థినిలు ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ సాదిక్ హజరత్ మనవరాళ్లు. స్థానిక పాఠశాలలో గురువారం పాఠశాల కరస్పాండెంట్ మరియు అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ప్రభుత్వ హెడ్మాస్టర్ మహబూబ్ బాషా మరియు విద్యార్థుల తండ్రి మౌలానా అబ్దుల్ అజీజ్ మరియు మతపెద్ద మొహమ్మద్ జాఫర్ సాదిక్, హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ విద్యార్థినిలను అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు తైక్వాండో జనరల్ సెక్రెటరీ ఎల్. టి చంద్రమౌళి మెడల్స్ సర్టిఫికెట్స్ జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అమిర్ భాష శిక్షణ ఇచ్చిన గురువుని శాలువ వేసి పూలమాలతో సన్మానం చేశారు.

ప్రతి ఒక్కరూ సేవ భావం కలిగియుండాలి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవ భావం కలిగి ఉండాలని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు.గురువారం నంద్యాల మండలంలోని అయ్యలూరు మెట్ట సమీపం లో మద్దిలేటి అనే కాపు సోదరుడు చిన్న హోటల్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవారు. ప్రమాదవశాత్తు నిన్నటి దినము రెండు రాత్రి 8 గంటల సమయంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి హోటల్లోని వంటసామాన్లతో పాటు బట్టలు,డబ్బు బూడిదపాలు అయిపో యాయి.ఈ విషయం అయ్యలూరు మెట్ట వాసి వైశ్య సోదరుడు చల్లా కృష్ణ వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తకు తెలియ జేయగా అతను శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి తెలియజేశారు.దీంతో ఎమ్మెల్యే గురువారం అయ్యలూరు గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నగదు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఏమైనా చిన్న సమస్యలు ఉంటే ఎటువంటి అభ్యంతరం లేకుండా నాతో నేరుగా కలిసి మాట్లాడవచ్చు అన్నారు. ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి గ్రామస్తులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

డిప్యూటీ మేయర్ వార్డులో తాగునీటికి తప్పని తిప్పలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూల్ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక 36 వార్డు డ్రైవర్స్ కాలనీలో రెండు వారాలుగా తాగినీటి సరఫరా నిలిచిపోవడంతో తగనీటి కోసం జనం అవస్థలు పడుతున్నారు. గురువారం కాలనీలో తాగునీరు సరఫరా చేస్తున్న మంచినీళ్ళ ట్యాంకర్ వద్ద మహిళలు క్యాన్లు బిందెలతో బారులు తీరారు. వేసవి మొదలు కాకముందే రోజువారీగా తాగునీటిని సరఫరా చేయకపోవడంపై కల్లూరు శివారు కాలనీ ప్రాంతాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు .తాగునీటికి ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే రాబోయే వేసవిలో తాగునీటకి మరిన్ని ఇబ్బందులు తప్పేటట్లు లేవని ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం నగర కార్యదర్శి రాముడు డ్రైవర్స్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఈ రహదారిలోనే రాకపోకలు కొనసాగిస్తున్న డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక తాగునీటి సమస్యను పట్టించుకోవట్లేదని విమ ర్శించారు. తాగునీటి పరిష్కారం కొరకు రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం చేపట్టా లని గత ప్రభుత్వంలో ను,ఈప్రభుత్వంలోను పోరాటాలు చేస్తూనే ఉన్నామని, పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు.కర్నూలు కార్పొరేషన్లో విలీనం చేసి 25 సంవత్సరాల అవుతున్న కల్లూరు కాలనీ ప్రజలకు రోజు తాగేందుకు నీళ్లు ఇవ్వడం లేదని విమర్శించారు. తక్షణమే కమిషనర్ స్పందిచి డ్రైవర్స్ కాలనీ ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని లేదంటే కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

గ్రామంలో దాహం కేకలు

తాగు నీటి బోరును వేసి గిరిజనులను ఆదుకోవాలి

చాలీ చాలని నీటికష్టాలతో గిరిజన మహిళలు

విశాలాంధ్ర - తుగ్గలి : ఎండాకాలం మొదలవు తుండడంతో గ్రామాల్లోని బోర్లలో నీటిశాతం తగ్గుముఖం పడుతోంది. దీనితో గ్రామాల్లో త్రాగునీటి సమస్య మొదల వౌతోందనే చెప్పాలి.మండల పరిధిలోని రోళ్లపాడు తాండా గిరిజన గ్రామంలో అదే సమస్య ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. గురువారం గ్రామంలో తాగునీటి కుళాయిల నుండి చాలీ చాలని నీరు వస్తుండడంతో మహిళలు ఇబ్బందులకు గురౌతున్నారు.రోళ్లపాడు తాండా గ్రామంలో బోరులో నీటిశాతం తగ్గుముఖం పట్టడంతో సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామప్రజాలను దృష్టిలో ఉంచుకొని అదనపు బోరు ఒకటి వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం ప్రాంతీయ సదస్సు ను జయప్రదం చేయాలని భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. రంగనాథ్, జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో శనివారం సాయంత్రం ఐదు గంటలకు లలిత కళా సమితి సి క్యాంప్ జరిగే రాజ్యాంగాన్ని రక్షించుకుం దాం ప్రజా సామాన్య కాపాడుదాం ప్రాంతీయ సదస్సు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సదస్సులో న్యాయవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి దాన్ని మిత్రపక్షాలను ఓడించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ సదస్సుకు సుప్రీంకోర్టు మాజీ నాయమూర్తి గోపాల గౌడు, సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ నాయకులు పి.దస్తగిరి,రవి మోహన్, సామ్ సాన్ పాల్గొన్నారు.

20న కర్నూల్ జడ్పీ సమావేశం

విశాలాంధ్ర - కర్నూల్ జిల్లా పరిషత్ : ఈనెల 20న కర్నూల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈవో జి.నాసర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జిల్లా పరిషత్ సమావేశం ఉదయం పది గంటలకు మొదలవుతుందని చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఇన్చార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డితోపాటు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ,అధికారులు ,శాసనస భ్యులు,ఎంపీలు,హాజరుకానున్నట్లు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా అండ్ పరిశుద్ధ శాఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి జిల్లా పరిషత్ మండల ప్రజాపరిస్థి తులు వార్షిక అర్జెంటు పై చర్చ ఉంటుందని అన్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాల జడ్పిటిసిలు, ఎంపీపీలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

విశాలాంధ్ర - ఆస్పరి : మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను మండల తహశీల్దార్ బి.ఈరమ్మ సందర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిశీలన కొరకు గురువారం కారుమంచి, ములగుందం,డి.కోటకొండ, బసువనూరు గ్రామాల్లోని పాఠశాలల్లోని విద్యుత్, ఫర్నిచర్, నీటివసతి, మూత్రశాలలు, వృద్ధుల దివ్యాంగుల కొరకు ర్యాంపులను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లోని వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పర్యటించి అక్కడ వసతులు, విద్యుత్, తాగునీరు సౌకర్యాలు, ర్యాంపు తదితర వసతులపై పూర్తి సమాచారం సేకరించి ఎన్నికల అధికారికి నివేదికలు అందించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి, ఓటు హక్కు వినియోగించుకునే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఆయా గ్రామాల వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఫాదర్ ఫెర్రర్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని ఎల్లార్తిలో రూరల్ డెవలప్మెం ట్ ట్రస్ట్ సంస్థ అధినేత ఫాదర్ సేవలు మరువలేమని ఆర్ డి టీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఫాదర్ ఫెర్రర్ ఆర్థిక సహాయంతో నిర్మించిన 29 నూతన గృహాలను గురువారం ప్రారంభించారు. ఆర్ డి టి సంస్థ సిబ్బంది 30 మంది స్పెన్ దేశస్తులు ప్రారంభోత్సవంలో హాజరయ్యారు స్పెయిన్ దేశస్తులు విద్యార్థులతో ఆటపాటలు నృత్యాలు చేసి ఆనందించారు. భార తదేశ ప్రజలు ఎంతో మంచి వారని సంప్రదాయం సాంస్కృతిక ఆచారాలు అన్నింటికీ మెట్టినిల్లుగా ఉందని స్పెయిన్ దేశీలు కొనియాడారు. ఆర్డిటి సిబ్బందికి స్పెయిన్ దేశస్తులకు ప్రజలు ఘనంగా స్వాగతించారు. ఆర్ డి టీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 29 మంది ఎస్సీ కుటుంబాలకు 82 లక్షల 65 వేల రూపాయలు ఖర్చు చేసి నూతన గృహాలను నిర్మించామని లబ్ధిదారులు నూతన గృహాలను ఉపయోగించుకొని పిల్ల పాపలతో సుఖంగా ఉండాలని కోరారు. ఆర్ డి టి సంస్థ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల విద్యార్థుల కోసం స్కాలర్షిష్ల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఓబులేసు సి ఓ, హనుమంతప్ప ఏ ఎల్ టి, దళిత సంఘాల నాయకులు ప్రజలు ఆర్డిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

నూతన వధూవరులు పవన్ కళ్యాణ్ రెడ్డి, కీర్తన రెడ్డి లను ఆశీర్వదించిన సీఎం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహం గురువారం కర్నూలు - కోడుమూరు రోడ్డు మార్గంలో ఉన్న కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకురాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి గన్నవరం ఎయిర్ పోర్టు నుండి నుండి బయలు దేరి ఉదయం 11.26 గంటలకు ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కి చేరుకొని నూతన వధూవరులు పవన్ కళ్యాణ్ రెడ్డి, కీర్తన రెడ్డి లను ఆశీర్వదించారు. అనంతరం వేదిక మీద ఉన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవ రెడ్డి, కుమారుడు జగన్మోహన్ రెడ్డి, వధూ వరులు, వారి కుటుంబ సభ్యులను పేరు పేరున పలకరించి వారితో గ్రూప్ ఫోటో దిగారు.వివాహ వేడుకల అనంతరం ముఖ్యమంత్రి వర్యులు మధ్యాహ్నం 12.07 గంటలకు హెలిప్యాడ్ చేరుకొని 12.09 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు బయలుదేరి వెళ్ళారు.. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహ వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరయ్యారు.ఈ వివాహన కార్యక్ర మంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, కార్మిక శాఖ మంత్రి గుమ్మ నూరు జయరాం ,ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన,ఎమ్మెల్సీలు రామ సుబ్బారెడ్డి, మధు సూధన్, కర్నూల్ మున్సిపల్ మేయర్ బి వై రామయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, నంద్యాల జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎమ్ఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డెప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, మాజీ పార్లమెంట్ సభ్యులు బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆలూరు : ఆంధ్రప్రదేశ్ హమాలి వర్కర్స్ యూనియన్ బజార్ హమాలి ముఠా కలసిలకు లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గురువారం ఆలూరు లో కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం నివాసములో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఏఐటీయూసి రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా హమాలి ముఠా జట్టు కలసి వంటి పేర్లతో పిలవబడే వర్కర్స్ లక్షలాదిగా ఉన్నారని, వీరంతా ప్రజలకు ఆహార ధాన్యాలు ఎగుమతి దిగుమతి తో పాటు ట్రాన్స్పోర్ట్ లో ఉన్న ఐరన్ వివిధ షాపులలో బస్టాండు,రైల్వే స్టేషన్లను సమాజ అభివృద్ధికి దోహదపడే యంత్ర పరికరాలగా వీరు సేవ చేస్తున్నారు. వీరికి మన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి చట్టాన్ని రూపకల్పన చేసి హమాలీ కార్మికులకు అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. మనదేశంలో హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టాన్ని అమలు చేస్తూ రాష్ట్రాలలో అనగా కేరళ తమిళనాడు ,మహారాష్ట్ర ప్రభుత్వాలు అమ్ములు చేస్తూ సౌకర్యాలు కల్పిస్తున్నారు. రాష్ట్రంలో కూడా ఆవిధంగా చట్టాన్ని రూపొందించాలని హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేసి రూపకల్పన చేయాలని వారు తెలియజేసారు.నిధులు భవనాలు యజమాన్యాల దగ్గర్నుండి ప్రభుత్వం కలెక్ట్ చేస్తుంది. రాష్ట్రంలో హమాలీ వర్క్ కార్మికులకు ఎటువంటి హక్కులు లేవు వీరికి పీ ఎఫ్, ఈ ఎస్ ఐ వంటి ఏమి లేవు, సెలవులు ఇన్సూరెన్స్ బెన్ఫిట్స్ గాని ఏ ఒక్కటి అమ్ములు కావడం లేదు దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు శివ, రైతు సంఘం మండల కార్యదర్శి సి.గోపాల్,సిద్ధి లింగ,రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బందును జయప్రదం చేయండి

ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు



విశాలాంధ్ర - కల్లూరు : దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఏపీరైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని పెద్దటేకూరు, దొడ్డిపాడు, చిన్నటేకూరు తదితర గ్రామాల నందు రేపు జరగబోయే గ్రామీణ బందుకు సంబంధించిన కరపత్రాలు రైతులకు వ్యవసాయ కూలీలకు భవన నిర్మాణ కార్మికులకు గ్రామప్రజలకు పంచి గ్రామీణ బందులో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సమితి సభ్యులు సీనియర్ నాయకులు పుల్లన్నబిసురేంద్ర యాదవ్డొడ్డి పాడుమహమ్మద్‌సా పెద్దటేకూరు భాషకళావతి సుంకులు చిన్నటేకూరు రామాంజనేయులు, సి శివ , రాముడు, సుంకన్న, శివ , శాలుమియా, భాషా మియా, షరీఫ్ ,సిద్దయ్య, వెంకటప్ప వెంకటేశ్వర్లు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకు చెక్కులు పంపిణీ



విశాలాంధ్ర - వెల్దుర్తి : ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు కొసనపల్లె గ్రామానికి చెందిన ఒకరు, పెరేముల గ్రామానికి చెందిన ఇద్దరు, మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఒక రైతు కుటుంబానికి ఏడు లక్షలు చొప్పున ముగ్గురు రైతు కుటుంబాలకు 21 లక్షల రూపాయల పంపిణీ చెక్కులను చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వం రైతుల సంక్షేమములో అన్నీ విధాల ఆదుకుంటుంది కావున క్షణికావేశములో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవి రెడ్డి,జెడ్పిటిసి సుంకన్న, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు, వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ భాష తదితరులు పాల్గొన్నారు.

సీఎం ను కలిసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్ : ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు కర్నూలు-కోడుమూరు రోడ్డు మార్గం లో ఉన్న కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వె న్షన్ ఫంక్షన్ హాల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం కర్నూలుకు విచ్చేశారు.ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కర్నూలు-కోడుమూరు రోడ్డు కింగ్ ప్యాలెస్ గ్రాండ్ సమీపం లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ దగ్గర కర్నూల్ జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నేడు దేశవ్యాప్త గ్రామీణ బంద్

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నేడు దేశవ్యాప్త గ్రామీణ బంధువులు జయప్రదం చేయాలని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నరసప్ప మీడియా ద్వారా ప్రజల కు, రైతులకు.గురువారం ఆయన మీడతో మాట్లాడుతూ కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడా నికి పూర్తిస్థాయిలో వ్యతిరేకించడం జరుగు తుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, రైతు రుణాలు రెండు లక్షలకు వరకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నాలు గు లేబర్ కోడలు రద్దుచేసి ప్రతి కార్మికులకు 26000 వేతనం కల్పించాలని కోరారు.కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్ల వరకు బడ్జెట్ను కేటాయించా లన్నారు. వ్యవసాయ కార్మికులకు రోజుకు 600 రూపాయలు వేతనం కల్పిస్తూ 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశలో ప్రభుత్వాలు కృషి చేయాలని కోరుతూ నేడు చేపట్టే దేశవ్యాప్తంగా గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సెన్సిటైజేషన్ ,పిఓఎస్ హెచ్ పై వర్క్‌షాప్

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా కోర్ట్ కర్నూలు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎస్.మనోహరు,కర్నూలు జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె.శామ్యూల్ గురువారం నాడు జెండర్ సెన్సిటైజేషన్ మరియు లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై అవగాహన, వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం నందు పని చేసే ప్రదేశంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నేరాలు పోష్ యాక్ట్ కిందకు వస్తాయి ఎలాంటి ఇన్సిడెంట్స్ జరిగినచో కమిటీ/సెల్‌కి తెలియజేయండి.వాటిపై తగిన చర్యలు తీసుకొనబ డుతాయి.నిందితులపై 160 రోజుల లోపల విచారణ చేసి, శిక్షను అమలు చేయబడును. లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై కూడా అవగాహన కల్పించారు. బాలికను రక్షిద్దాం, బాలికను చదివిద్దాం పై ప్రతిజ్ఞ కూడా చేయించారు.కర్నూలు ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం కలిగి వున్న వారందరికి సత్వర న్యాయం అందించే ఉద్దేశ్యం తో ఏర్పాటు చేయబడిన వ్యవస్థ పర్మనెంట్ లోక్ అదాలత్.ఈ వ్యవస్థ ద్వారా ప్రజా ప్రయోజిత సేవ రంగాలకు సంబంధించిన సేవలలో లోపాల వలన కలుగు నష్టాలను విన్నవించిన వెంటనే న్యాయం పొందవచ్చును.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటరీ, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్-2

వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా తెలుగులో

విశాలాంధ్ర - కర్నూలు : తెలుగు ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ పొందినఛానళ్లలో ఒకటైన జీతెలుగు తన ప్రేక్షకులను అలరించేం దుకు అందివచ్చిన ప్రతిఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగుప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరో బ్లాక్బస్టర్ హిట్ని ఈ ఆదివారం కానుకగా అందించనుంది. 2023లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గద్దర్ -2 వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా తెలుగులో ప్రసారం చేయనుంది.

వామపక్ష పార్టీలతో కలిసి జెండా ఎగురవేస్తాం



విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగంగా వామపక్ష పార్టీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,దేశ రాజకీయాల్లో జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు బాబురావు దీమా వ్యక్తం చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జిల్లా ఉపాధ్యక్షుడు దిలీప్ దోక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో ఉన్నది అత్యధిక జనాభా రైతులేనని,దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దులో రైతులు ఆందోళన చేస్తుంటే పోలీసు బలగాలతో రైతు ఉద్యమాలను అణిచివేసేందుకు శత విధాలుగా ప్రయత్నాలకు పూనుకోవడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుమాలిన చర్య అనీ ఆగ్రహ వ్యక్తం చేశారు. దేశంలో ఉన్నది ప్రజాస్వామ్య రాజ్యమా,దోపిడీ రాజ్యమా అని నిలదీశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భూమిపై ఉండే ప్రతి జీవరాశిని దృష్టిలో ఉంచుకొని ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా ఛాయాచక్షులు వహించి రాజ్యాంగాన్ని రచిస్తే బిజెపి ప్రభుత్వం బ్లాక్ మెయిల్, దోపిడీ,దౌర్జన్యాలకు పాల్పడుతూ రాజ్యాంగ నిబంధనలు నీరుగారిచే పరిస్థితిలో వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం విదేశాల బ్యాంకులలో కోట్లాది రూపాయల అప్పులు తీసుకువచ్చి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని మోడీ ప్రభుత్వానికి దక్కిందన్నారు.దేశ సంపదను అదాని,అంబానీలకు దోచిపెట్టడం జరుగుతుందని ప్రజలు గమని ంచాలన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ భావాలతో రాజకీయాలు చేయడం బిజెపి పార్టీకి ఇదే ఆఖరి ఎన్నికలు కావచ్చని అభిప్రాయపడ్డారు. ఎలక్షన్లలో వివి ప్యాడ్ లో లు రద్దు చేయాలని, ఎన్నికలలో మాన్యువల్ గా పోటీ చేసి 100 సీట్లు గెలవండి చాలు చూద్దామని సవాల్ విసిరారు.రాష్ట్రంలో సుదీర్ఘం నాలుగున్నర సంవత్సరాలు ఏమాత్రం జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా కేవలం ఎన్నికల కోసమే ప్రజల, నిరుద్యోగుల ఓట్ల దండుకునేందుకే డీఎస్సీ విడుదల చేయడం,ఎన్నికల స్టంట్‌గా భావిస్తామని చెప్పుకొచ్చారు.మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే వైయస్ జగన్మోహన్ రెడ్డికి మింగుడు బారడం లేదనీ,తన ఆస్తులకు, తనకు ఇబ్బంది కలుగుతుం దేమోనని బీ-టీము ఏర్పాటు చేసి ఆమెపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. షర్మిలారెడ్డి పై సంబంధం లేని ఆరోపణలు చేసిన,ఆమె చేసే రాజకీ యాలపై బురదజల్లే ప్రయత్నాలు చేసినా ఊరుకునే ప్రసక్తి లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధుల ఇండ్ల ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఏపీ రాష్ట్రంలో వామపక్ష పార్టీలతో కలిసి సార్వత్రిక ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతామని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇండియా కూటమిలో భాగంగా వామపక్ష పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి రాహుల్ గాంధీని ప్రధాని చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై బెదిరింపులకు వివిధ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తి లేదని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి హెచ్చరించారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి సమీక్ష సమావేశాలు, రచ్చబండ కార్యక్రమాలు,బహిరంగ సభలకు వస్తున్నట్లు మీడియాకు తెలియ జేశారు.మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లాజితన్,మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు ప్రమీలమ్మ,సిటీ అధ్యక్షురాలు లలితమ్మ, అబ్దుల్ గౌస్ హై, మారుతిరావు,సాయినాథ్,దేవిశెట్టి వీరేష్,శ్రీనిత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే ఊరుకోం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల జిల్లా నంద్యాల మండలం పరిధిలోని చాపిరేవుల గ్రామ సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 153 నందలి 17.40 ఎకరాల ప్రభుత్వ భూమి ని ఎవరైనా ఆక్రమిస్తే ఊరుకోమని అధికారులైన ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, చాపిరేవుల, విఆర్ఓ బాలన్న, కొంతమంది గ్రామస్తులతో కలసి గురువారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రజా సంఘాలవారు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేయాలని బాధ్యత అధికారులకు ఉందన్నారు. అలాకాకుండా గ్రామ పాలకుల మెప్పు కోసమో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమో ఏర్పాటు చేస్తే వామపక్షాలు, ప్రజా సంఘాలు పేదల కోసం అండగా ఉంటామని చెప్తున్నారు. సుమారు సంవత్సరం క్రితం అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎన్నో ఆందోళనలు చేపట్టిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ సర్వే నెంబర్ స్థలంలో వామపక్ష పార్టీలు జెండాలు పాతినట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు. అయితే అధికారులు మాత్రం కొంతమంది నాయకులతో కలిసి గురువారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాసంఘాల వారైనా, పాలకుల అండదండలు ఉన్నవారైనా, రియల్ ఎస్టేట్ వ్యాపారులైన ప్రభుత్వానికి చెందిన భూమిని ఆక్రమిస్తే ప్రభుత్వ భూమి అక్రమాల చట్టం 1905 ప్రకారం చట్టరీత్యా నేరం అని,ఇలాంటి చర్యలకు పాల్పడిన యెడల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ గతంలో విధులు నిర్వహించిన నంద్యాల తాసిల్దార్ తెలియజేయడం జరిగింది. కానీ ఆగమేఘాల మీద కొంతమంది గ్రామస్తులతో కలిసి చాపిరేవుల పొలిమేరలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఫిబ్రవరి 2వ తేదీ ఎమ్మార్వో సమక్షంలో పోలీసులు జెసిబితో అక్రమంగా వేసిన గుడిసెలను తొలగించడం జరిగింది. ఇలా అన్యక్రాంతం అవుతుందని చాపిరేవుల ఎస్సీ కాలనీ ప్రజలు ఫిబ్రవరి 5వ తేదీ సోమవారం నాడు స్పందనలో జిల్లా కలెక్టర్ కు అర్జీవడం జరిగింది. కలెక్టర్ వెంటనే స్పందించి చాపిరేవుల పొలిమేరలో ఉన్న ప్రభుత్వభూమి కబ్జాకు, అన్యాక్రాంతం కు గురికాకుండా చూడాలని ఆర్డిఓ మల్లికార్జున రెడ్డికి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 9వ తేదీ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేయడం జరిగిందని, ఎమ్మార్వో వెంటనే స్పందించి ఇతరులు ఎవరు కూడా కబ్జా చేయకుండా,అన్యక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని అధికారులు అంటున్నారు. కానీ చాపిరేవుల గ్రామంలో ఎస్సీ కాలనీలో చాలామంది నిరుపేదలు ఉన్నారని, దాదాపు 400 కుటుంబాలు ఉన్నాయని అందువల్ల దళిత కులాలకు చెందినవారు జీవనం సాగిస్తున్నారు. అందువల్ల రాజకీయ నేతల అతి తెలివితేటలతో గ్రామంలో గొడవలు పడే అవకాశం ఉందని కలెక్టర్ వెంటనే స్పందించి, ఆ స్థలాలు రాజకీయ నాయకులకు, కబ్జాదారులకు, చేతిలో పడకుండా చూడాలని వామపక్ష ప్రజా సంఘాలకు చెందిన నాయకులు నల్లల సుబ్బరాయుడు, గంటల జీవ రత్నం, జింకల వెంకటయ్యలు పై అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు..

పంట రుణాలు చెల్లించండి..వడ్డీ రాయితీ పొందండి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రములోని కేడీసీసీ శిరివెళ్ల బ్రాంచ్ బ్యాంక్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సొసైటీ ల పరిధిలో ఆయా గ్రామాల రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వడ్డీ రాయితీని లబ్ది పొందాలని కేడీసీసీ బ్రాంచ్ మేనేజర్ పి రేణుక పిలుపునిచ్చారు. గురువారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పంట కోతలు చివరి దశకు వచ్చాయని, దిగుబడులు అన్నదాతల ఇళ్లకు చేరుతున్న సందర్భంగా రైతన్నలు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించడం వల్ల 7 శాతం వడ్డీ చెల్లించి తిరిగి 3శాతం రాయితీని లబ్ది పొందేందుకు అర్హులు అవుతారని తెలిపారు.శిరివెళ్ళ, బోయలకుంట్ల, యాల్లూరు, గోస్పాడు, రుద్రవరం, చిన్న కంబలూరు, తదితర సహకార సంఘ రైతు సోదరులు తీసుకున్న పంట రుణాలు సకాలం లో 7% వడ్డీ తో రుణాలు రెనువల్ చేసుకొవాలన్నారు, కేంద్ర ప్రభుత్వం అందించే 3% వడ్డీని మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే 4% వడ్డీ రాయితీని అన్నదాతలు పొందగలరని సూచించారు. తీసుకున్న పంట రుణాలు సకాలంలో తిరిగి చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి తోడ్పడగలరని బ్యాంక్ మేనేజర్ రేణుక పేర్కొన్నారు. అసిస్టెంట్ మేనేజర్ సుబ్బరాయుడు, ప్రసాద్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ మైనార్టీ నాయకులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలో మోమిన్ హుసేన్ సాబ్ అంజుమన్ ఏ ఖబరస్తాన్ కమిటి కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి నాగూర్ ఖాన్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సి.కలీముల్లా రావడం తో వారికి శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఫసిపిల్ మున్నా, కమిటి కార్యాలయానికి విచ్చేసిన అతిథులను అప్యాయంగా పలకరించి మాట్లాడిన కమిటీ అధ్యక్షులు మోమిన్ ఇబ్రాహీం ఖలీలుల్లా, కమిటీ ట్రెజరర్ ముహమ్మద్ షరీఫ్, కమిటి సభ్యులు టైగర్ బాబు, బైరాపురం రహీం, రసూల్ మియా, ముసలిమడుగు షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

టెట్,డి.ఎస్.సి కి పరిక్ష కు నెల వ్యవధి

అయోమయంలో విద్యార్థులు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : టెట్ ,డీఎస్సీకి సమయము నేల వ్యవధి ఉన్నందువలన నిరుద్యోగులు ఏ పరీక్షకు సిద్ధం కావాలో అర్థం కావడం లేదని నంద్యాల జిల్లా నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ దేవరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన కోవెలకుంట్ల ఎమ్మార్వో జయప్రకాష్ కు నిరుద్యోగులతో కలిసి రెండు నెలలు వ్యవధి పెంచాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ టెట్ పరీక్షకు రెండు నెలలు టెట్ తర్వాత డిఎస్సి కి రెండు నెలల సమయం హెచ్చించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేట్టు పరీక్షకు డిఎస్సి కి సమయం కేటాయించకపోతే నిరుద్యోగులు తీవ్ర ఒత్తిడికి లోనవుతారని దీనివలన నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన ప్రభుత్వంకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు సుబ్బయ్య రహీం మధుమోహన్ పాల్గొన్నారు.

సభకు భారీగా తరలి రావాలి

విశాలాంధ్ర - కల్లూరు: సిద్ధం అనే సభను ఈనెల 18 వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగే సభకు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఎమ్మెల్యే కాటసాని స్వగృహం లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రసంగించిన మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి సిద్ధం సభకు మన నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున హాజరయి, సభను విజయవంతం చేయాలని కోరారు ఎమ్మెల్యే అందరూ సమన్వయంతో కలసి కట్టుగా వెళ్లి,తిరిగి జాగ్రత్తగా ఇళ్లకు చేరాలని సూచించారు ఎమ్మెల్యే గారు.అనంతరం సిద్ధం పోస్టర్ ను ఆవిష్కరించారు ఎమ్మెల్యే గారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఓర్వకల్, కల్లూరు మండలాలు మరియు కల్లూరుఅర్బన్లో నిప్రజా ప్రతినిధులు (జడ్పీటీసీలు, ఎంపీపీ లు,సర్పంచులు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు) వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ను కలిసిన కమిషనర్

విశాలాంధ్ర- ఆత్మకూరుటౌన్ : పట్టణంలో వైసీపీ కార్యాలయం నందు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆత్మకూరు నూతన మున్సిపల్ కమిషనర్ డి.హరిప్రసాద్ కౌన్సిలర్ విజయ్ చౌదరి కలిశారు.

ప్రజల సమస్యలు తీరుస్తా...టి.జి భరత్

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : పదేళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్న కర్నూలు ప్రజలకు అండగా ఉండేందుకు భరోసా యాత్ర ప్రారంభించినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని పెద్దమార్కెట్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆయన సైకిల్ యాత్ర ప్రారంభించారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ నగర వీధుల్లో సైకిల్ తొక్కారు. అనంతరం సంస్కృతం పాఠశాల వద్ద టి.జి వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ పదేళ్లుగా కర్నూల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజలకు సరైన పాలన అందక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. అందుకే ప్రజలకు తాను అండగా ఉంటానని చెబుతూ సైకిల్ యాత్ర చేపట్టినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నట్లు చెప్పారు.

కర్నూల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాం...

కర్నూల్ ప్రజల కోసం తమ టిజివి సంస్థల ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని టి.జి భరత్ తెలిపారు. ప్రజలకు శుద్ధమైన నీరు అందించాలన్న ఉద్దేశంతో టి.జి వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేశామని చెప్పారు.అయితే ఈ ఐదేళ్లలో కరెంటు, నీళ్లు అందించడంలో తమకు పాలకులు, అధికారుల నుండి సరైన సహకారం అందలేదన్నారు. అందుకే పలు చోట్ల ఉచిత వాటర్ ప్లాంట్ల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజలకు అందించే మినరల్ వాటర్ ప్లాంట్ల విషయంలో సైతం సమస్యలు సృష్టించడం జరిగిందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలు గుర్తించాలని టి.జి భరత్ కోరారు. తాను అధికారంలోకి రాగానే ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

భరోసా యాత్ర సాగిందిలా..

సంస్కృతం పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ చేరుకొని అక్కడ అంబేద్కర్

విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి విక్టరీ టాకీస్, గడియారం ఆసుపత్రి, చిన్న అమ్మవారి శాల, మాసుం బాష దర్గా, లాల్ మసీద్, దర్వేష్ ఖాద్రీ దర్గా, బాపూజీ నగర్ రామాలయం, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్ సెంటర్ నుండి మౌర్య ఇన్ చేరుకుంది. యాత్రలో భాగంగా టి.జి.వి సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వద్ద ఆగి చూపిస్తూ ముందుకు సాగారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన ఇంచార్జి అర్షద్, జనసేన రాయలసీమ ఎలక్షన్ కన్వీనర్ పవన్, టిడిపి సీనియర్ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత లోక్ అదాలత్ లో సత్వర పరిష్కారం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : ఎమ్మిగనూర్ మండలం కర్నూలు జిల్లా కు చెందిన లక్ష్మి వెంకటేశ్వర మోడరన్ రైస్ మిల్ యొక్క నిర్వాహక భాగస్వామి అయిన జి.సూర్యనారాయణ శెట్టి, 84 సం. (వాది) తన మిల్లును నడుపుకోనుటకు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎమ్మిగనూర్ (ప్రతివాది) వారికి రూ. 1,16,050/-పూచిగా చెల్లించి వారి నుండి విద్యుత్ శక్తి సరఫరా తీసుకున్నారు. వాది తన ఆర్థిక ఇబ్బందుల వలన రైస్ మిల్లును మూసివేసారు. తన యొక్క పూచి కత్తు గా జమ చేయించుకున్న డబ్బును ప్రతివాదిని ఎన్ని మార్లు అభ్యర్దిన్చినప్పటికి స్పందించలేదు కావున ప్రతివాది యొక్క లోపం వున్నదని, తనకు రావాల్సిన రూ. 1,16,050/- నష్టపరిహారం క్రింద రూ. 1,00,000/- తనకు ఇప్పించమని శాశ్వత లోక్ అదాలత్ ను ఆశ్రయించినారు. శాశ్వత లోక్ అదాలత్ వాది యొక్క అభ్యర్ధనను పరిశీలించి ఏపీ ఎస్పీడీసీఎల్ ఎమ్మిగనురు వారిని రూ. 1,14,310/- నష్టపరిహారం క్రింద రూ. 60,000/- చెల్లిచవలసిందిగా శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం.వెంకట హరినాథ్ సభ్యులు టి.శివ శంకర్ రెడ్డి,డి.రాజు బాబు ఆధ్వర్యంలో మరియు బి.మురళి మనోహర్, ఎ.చంద్రమౌలిస్వర రెడ్డి అడ్వకేట్స్ వారి సమక్షం లో అవార్డు మంజూరు చేశారు. కర్నూలు ప్రజలకు తెలియచేయడం ఏమనగా ప్రజా వినియోగ సేవలకు సంబంధించి ఏవైనా కేసులు ఉంటే శాశ్వత లోక్ అదాలత్‌ను సంప్రదించి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా సత్వరంగా పరిష్కరించుకోగలరు.శాశ్వత లోక్ అదాలత్ లో రాజి ద్వారా కాని లేదా తీర్పు ద్వారా కాని కేసు పరిష్కారం జరిగితే, అటువంటి తీర్పుపై అప్పీలు లేదు.ఈ వ్యవస్థ ద్వారా10 ప్రజా ప్రయోజిత సేవ రంగాలకు సంబంధించిన సేవలలో లోపాల వలన కలుగు నష్టాలను విన్నవించి సంబంధించిన న్యాయం త్వరగా పొందవచ్చును.రవాణా సేవలు : రోడ్డు, విమాన సేవలకు సంబంధించి ప్రయాణికులు తరలింపు, సరుకుల రవాణా సేవలు.పోస్టల్, టెలిగ్రామ్, టెలిఫోన్ సేవలు.విద్యుత్,నీటి సరఫరా సేవలు ఏదేని సంస్థ ద్వారా అందించే సేవలు.మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీల సంబంధించి : మురుగు నీటి కాల్వల నిర్వహణ మరియు ప్రజా పరిరక్షణ లాంటి సేవలు.ప్రజా ఆరోగ్యం, వైద్య చికిత్సా కేంద్రాలు: ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ సేవలు. భీమా సౌకర్యం: జీవిత భీమా, సాధారణ భీమాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవిత భీమా, వాహన, పంటల, గృహ భీమా మొదలగు సేవలు.బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు. విద్య, విద్యాసంస్థలు ప్రభుత్వ,ప్రైవేటు విద్య సంస్థల సేవలు. స్థిరాస్తి వ్యాపారం (రియల్ ఎస్టేట్): ప్లాట్స్ మరియు గృహ నిర్మాణ సేవలు.

సిద్దేశ్వరుని రథోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రమైన హొలాగుండ సిద్దేశ్వర స్వామి రథోత్సవం ఈనెల 18న సాయంత్రం ఏడు గంటలకు అంగరంగ వైభవంగా జరుగుతుంది. స్వామి వారి ఉత్సవాలు సందర్భంగా 13 వ కంకణా ధారణ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త రాజా పంపను గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. స్వామి వారి రథోత్సవాల సందర్భంగా 16న నంది ఉత్సవం 17న గజోత్సవం 18న స్వామివారి మహారౌత్రోత్సవం సాయంత్రం ఏడు గంటలకు జరుగుతుందని ఆలయ ధర్మకర్త రాజా పంపన గౌడ గురువారం తెలిపారు. 19వ లంకా దహనం కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయని అదే రోజు సిద్ధమ్మ సిద్ధప్ప స్వామిల కల్యాణోత్సవం జరుగుతుందని అన్నారు. 20వ తేదీన వసంతోత్సవం స్వామి వారి విగ్రహాలు ఆలయ ధర్మకర్త ఇంటికి చేరుకుంటాయని అన్నారు. రథోత్సవం సందర్భంగా స్థానిక ఎదురు బసవన్న గుడి నుండి రథం వరకు ప్రోక్ లైనర్ యంత్రం ద్వారా తేరు వీధిని చదును చేశారు. అలాగే సర్పంచ్ చలవది రంగమ్మ గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది చెత్తాచెదారాన్ని ముళ్ళకంపలను తొలగించి జెసిబి యంత్రం ద్వారా మైదానాన్ని చదును చేశారు. రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రథోత్సవానికి వచ్చే భక్తులకు త్రాగునీరు పారిశుద్యం విద్యుత్ దీపాలు సమస్య లేకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ఆలయ ధర్మకర్త రాజా పంపిణీ మాట్లాడుతూ రథోత్సవానికి లక్షలాదిమంది హాజరవుతారని ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని త్రాగునీరు విద్యుత్ పారిశుద్యం లోపించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రథోత్సవానికి భక్తులు ప్రజలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్వామివారి ఉత్సవాలు ఆరు రోజులపాటు కన్నుల పండుగ జరుగుతుందని అన్నారు. శివాలయాన్ని భూకేశ్వర స్వామిఎ దురు బసవన్న ఆలయాన్ని నిర్వాహకులు అన్ని హంగులతో ముస్తాబు చేశారు ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

వైభవంగా ధ్వంజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ సీతారాముల దేవాలయం వద్ద ధ్వజస్థంభము మరియు నవగ్రహ దంపతుల ప్రతిష్టాపన మహోత్సవం దాత గ్రామ సర్పంచ్ అంజినమ్మ, శివరాం దంపతుల ఆధ్వర్యంలో గురువారం వైభవంగా జరిగింది. గ్రామ పురోహితులు ,వేద పండితులు హెూమం నిర్వహించారు. శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య స్వామివారి ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. అలాగే శ్రీ సీతారాముల దేవాలయంలో వేద పండితులు వేద మంత్రాలు పఠిస్తుండంగా నవగ్రహ దంపతుల విగ్రహాల ప్రతిష్టాపన జరిగింది. ధ్వజ స్తంభం మరియు నవగ్రహ దంపతుల ప్రతిష్టాపన మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీ సీతారాముల దేవాలయం నిర్మాణం, ధ్వజస్తంభం మరియు నవగ్రహ దంపతుల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామ సర్పంచ్ అంజినమ్మ, శివరాం దంపతుల సొంత నిధులతో నిర్వహించారు. శ్రీ సీతారాముల ధ్వంజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి మంత్రాలయం టీడీపీ బీసీ నాయకులు మాధవరం రాఘవేంద్రరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి దీవెనలు బసలదొడ్డి గ్రామానికి మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లంకారెడ్డి, కృష్ణ, మల్లేష్, కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు గోపాల్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.